ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 19.02.2026 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను రూపొందించడంలో క్రిటికల్ మినరల్స్ పాత్ర పెరుగుతోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

2. ఈ నెల 25వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ పరీక్షలకు హాల్ టికెట్లను తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ఈ రోజు ఆన్ లైన్ లో అందుబాటులో ఉంచింది.

3. త్వరలోనే నూతన రాజకీయ పార్టీ ప్రారంభించనున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటించారు.

4. కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో 95 శాతం పెండింగ్‌లో ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కె. తారక రామారావు రాసిన బహిరంగ లేఖలో పేర్కొన్నారు.

---------------------------

**KISHAN REDDY**

న్యూఢిల్లీలో జరిగిన ఇండియన్ క్రిటికల్ మినరల్స్ పౌండేషన్ ఫర్ ఏ సస్టేనబుల్ ఫ్యూచర్ రెండవ సంచిక కార్యక్రమంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రపంచ ఆర్థిక వ్యవస్థను రూపొందించడంలో క్రిటికల్ మినరల్స్ పాత్ర పెరుగుతోందని ప్రముఖంగా ప్రస్తావించారు. సౌర ఇంధనం, లిథియం, రాగి ఆధారిత సాంకేతికత లాంటి అధునాతన రంగాల్లో ఈ మినరల్స్ వెన్నుముక లాంటివని

అన్నారు. ఈ కీలక వనరుల లభ్యత, ఈ రంగంలో స్థిరమైన అభివృద్ధి అనుగుణంగానే ప్రపంచ భవిష్యత్ ఆధారపడి ఉందనే విషయాన్ని ఆయన తన ప్రారంభోత్సవ ఉపన్యాసంలో గుర్తు చేశారు. దేశంలోని కీలక వనరుల భద్రతల బలోపేతాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ కీలక ఖనిజాల వెలికి తీత కోసం 41 ప్రైవేట్ ఏజెన్సీలకు అనుమతులు ఇచ్చామని, ఇదొక కీలక ముందడుగని ఆయన తెలిపారు.

**PN**

--------------------------------

**TGBIE**

ఈ నెల 25వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ పరీక్షలకు హాల్ టికెట్లను తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ఈ రోజు ఆన్ లైన్ లో అందుబాటులో ఉంచింది. ఈ పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 9.9 లక్షల మంది విద్యార్థులు హాజరవుతారని బోర్డు అధికారులు తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరానికి సంబంధించిన విద్యార్థుల హాల్ టికెట్లు ఆన్ లైన్ లో అందుబాటులో ఉన్నాయని సంబంధిత కాలేజీల లాగిన్ లు ఉపయోగించి వాటిని పొందవచ్చని తెలియజేశారు. విద్యార్థులు తమ కాలేజీ ప్రిన్సిపల్ ను హాల్ టికెట్ల కొరకై సంప్రదించాలని సూచించారు. హాల్ టికెట్ లో ఎటువంటి లోపాలను గుర్తించినట్లైతే వాటి నివారణ కోసం తక్షణమే ఆ వివరాలను ప్రిన్సిపల్ ద్వారా బోర్డు దృష్టికి తీసుకురావాలని సూచించారు

**PN**

-------------------------------

**STATUES**

తెలంగాణలోని 33 సమీకృత జిల్లా కార్యాలయాల, సముదాయల్లో తెలంగాణ  తల్లి విగ్రహాల ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వం అధికారిక అనుమతులు జారీ చేసింది. ఈ ప్రాజెక్టు కోసం 5 కోట్ల 80 లక్షల రూపాయల వ్యయాన్ని ప్రభుత్వం ఆమోదించింది. దీనిలో 2025-26 బడ్జెట్

వ్యయంకి సంబంధించి 2.5 కోట్లతో పాటు 3.3 కోట్లు అదనపు నిధులు ఉన్నాయి. ఈ దిశగా అవసరమైన చర్యలు చేపట్టి ప్రాజెక్టును అమలు చేయాలని రోడ్డు, భవనాల శాఖ చీఫ్ ఇంజినీర్ అధికారులకు సూచించారు.

**DESK**

---------------------------

**KAVITHA**

త్వరలోనే నూతన రాజకీయ పార్టీ ప్రారంభించనున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు మాజీ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటించారు. పార్టీ అధికారిక ఆవిర్భావం మే మొదటి వారంలో ఉండవచ్చని ఆమె తన జూబ్లీహిల్స్ కార్యాలయంలో వీడియాతో ఈ విషయాన్ని వెల్లడించారు. రాష్ట్ర గుర్తింపు, ఆకాంక్షలను ప్రతిబింబించేలా తమ పార్టీ పేరులో తెలంగాణ పదం తప్పకుండా ఉంటుందని ఆమె ధృవీకరించారు. ఎన్నికల్లో పోటీకి సంబంధించి తాను తెలంగాణలో ఎక్కడినుంచైనా పోటీ చేయడానికి సిద్దమేనని, అదే సమయంలో తన మొదటి ప్రాధాన్యత సిద్దిపేట శాసన సభ స్థానం తర్వాత వరుసలో బోధన్ శాసన సభ స్థానం ఉన్నాయని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీలు రెండు తమ ఉనికిని కోల్పోతాయని తన పెట్టబోయే పార్టీ ప్రధాన ప్రతిపక్షం అవుతుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

**PN**

--------------------------------

**KHARGE**

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్డున ఖర్గే ఆ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో సహ్ తెలంగాణ కాంగ్రెస్ నాయకుల సమావేశం ముగిసింది. 2 గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ఇంఛార్జ్ మీనాక్షీ నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కూడా పాల్గొని తెలంగాణలో పురపాలక ఎన్నికల్లో పార్టీ సాధించిన ఘన విజయంపై సమీక్షించారు. సాంఘీక సంక్షేమం ఆర్థిక

స్వావలంభన ద్వారా తమ పార్టీ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి కట్టుబడి ఉందని ఆ సమావేశం తర్వాత ఖర్గే ఎక్స్ లో పోస్టు చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చురుకుగా అమలు చేస్తుందని ఆయన తెలిపారు.

**PTC- SRD**

**----------------------**

**RAMCHANDER RAO**

శివాజీ మహారాజ్ ఒక మరాఠా యుద్ధ వీరుడే కాదని, ఆయన జాతి గౌరవాన్ని రక్షించడం కోసం మొగలులతో పోరాడాడని, భారతీయులందరూ గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ చందర్ రావు ఉద్ఘాటించారు. ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శివాజీ మహారాజ్ కి నివాళులర్పించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శివాజీ పట్ల గౌరవం ఒక్క మతానికి, కులానికి చెందినది కాదని అన్నారు. శివాజీ మహారాజ్ పరిపాలన నైపుణ్యం, ప్రజా సంక్షేమ సంస్కరణలు యావత్ జాతికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.

**PN**

**--------------------------**

**సీఎం కప్**

నారాయణపేట జిల్లా మక్తల్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్న సీఎం కప్-2026 కబడ్డీ పోటీలకు అధికారులు విస్తృతమైన ఏర్పాట్లు చేశారు రేపటి నుండి ఈ నెల 23 వరకు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నారు... పోటీలకు సంబంధించిన ఏర్పాట్లను నారాయణపేట జిల్లా క్రీడా శాఖ అధికారి వెంకటేష్ శెట్టి పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 33 జిల్లాలకు సంబంధించిన మహిళలు పురుషుల 65 జట్లు ఈ క్రీడా పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

**Byte: జిల్లా క్రీడా శాఖ అధికారి వెంకటేష్ శెట్టి**

**పీటీసీ – మహబూబ్ నగర్**

-----------------------------

**KTR**

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో 95 శాతం పెండింగ్‌లో ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కె. తారక రామారావు రాసిన బహిరంగ లేఖలో పేర్కొన్నారు. ఆరు గ్యారంటీల పేర్లు చెప్పి.. అధికారంలోకి వచ్చి, గడిచిన రెండు బడ్జెట్లలో హామీల అమలుకు కేటాయింపులు చేయలేదని, ఇచ్చిన హామీలకు ఈ సారైనా బడ్జెట్ కేటాయింపులు చేయాలని కేటీఆర్ అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలతో పాటు స్త్రీ, వృద్దులు, యువత, విద్యార్థులు, రైతుల సంక్షేమం కొరకు ఈ బడ్జెట్‌లో తగినన్ని నిధులు కేటాయించాలని, ఇక తెలంగాణ సమాజం ఓపికపట్టే ప్రసక్తే లేదని డిమాండ్ చేశారు. 2026-27 బడ్జెట్ లో హామీల అమలుకు నిధులు కేటాయించటంలో వైఫల్యం చెందితే.. ప్రభుత్వంపై ప్రజల తరపున ఒత్తిడి పెంచుతామని హెచ్చరించారు.

**DESK**

-----------------------------

**JANAGAON**

జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఈరోజు శిశు సంరక్షణ కేంద్రాన్ని డిసిపి రాజమహేంద్ర నాయక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన శిశు సంరక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లాలోని మహిళా ఉద్యోగులను కోరారు. మహిళా ఉద్యోగులు తమ పిల్లల్ని వదిలి విధులు నిర్వహిస్తున్నారని, ఇకపై ఐదేళ్ల లోపు ఉన్న చంటి పిల్లలను తమతో పాటు తీసుకువచ్చి కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన శిశు సంరక్షణ కేంద్రంలో ఉంచాలని పేర్కొన్నారు. శిశు సంరక్షణ కేంద్రంలో ఉన్న ఆట వస్తువులని ఎప్పటికప్పుడు పరిశుభ్రం గా పెట్టాలని కో రారు.చిన్నారులని జాగ్రత్త గా  చూసుకోవాలని మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులకు కలెక్టర్ తెలిపారు.

**PTC-JGN**

--------------------------------

**PEDDAPALLY**

పత్తి రైతులు ఆందోళన చెందవద్దని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ విజ్ఞప్తి చేశారు. గత కొన్ని రోజులుగా పత్తి కొనుగోలు విషయంలో రైతులు చాలా ఆందోళన పడుతున్నారని, పత్తి కొనుగోలు నిలిపివేయడాన్ని వ్యతిరేకిస్తున్న విషయాన్ని సీసీఐ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. రేపటి నుంచి మార్చి 15 వరకు పత్తి కొనుగోలు చేయాలని అభ్యర్థించినట్టు తెలిపారు. సానుకూల నిర్ణయం తీసుకుంటామని సీసీఐ సీఎండీ హామీ ఇచ్చినట్లు ఎంపీ పేర్కొన్నారు.

**PTC- PDPL**

----------------------------

**KAMAREDDY**

విద్యార్థుల భవిష్యత్తే దేశ భవిష్యత్తు అని, చిన్నపిల్లల అవసరాలను గుర్తించి వారికి సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అన్నారు. జుక్కల్ మండలం కౌలాస్ గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ను ఆయన సందర్శించి మాట్లాడుతూ.... ప్రభుత్వం విద్యతో పాటు పిల్లల మౌలిక అవసరాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని తెలిపారు. పిల్లల ముఖాల్లో చిరునవ్వులు చూసి స్థానికులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేయగా.. ఇలాంటి సేవా కార్యక్రమాలు మున్ముందు కూడా కొనసాగిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

**PTC-KMN**

-------------------------

**ర్యాంప్' ప్రాజెక్ట్**

సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు అంతర్జాతీయస్థాయిలో రాణించాలంటే, జెడ్ సర్టిఫికేషన్ ఎంతో అవసరమని, రాజన్న సిరిసిల్ల జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్

హన్మంతు  అన్నారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలోని మహిళ సమాఖ్య మీటింగ్ హాలులో కేంద్ర ప్రభుత్వ 'ర్యాంప్' ప్రాజెక్ట్ కింద నిర్వహించిన  అవగా హన సదస్సులో ఆయన మాట్లాడుతూ..నాణ్య మైన ఉత్పత్తులను తయారుచేస్తూ పర్యావరణానికి హాని కలగకుండా పరిశ్రమలు నడపడమే సర్టిఫికేషన్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు.

**పీటీసీ – రాజన్న సిరిసిల్ల**

----------------------------

**భద్రాచలం**

భద్రాచలం పట్టణంలోని గిరి బజార్ ప్రాంగణంలో 15  లక్షల రూపాయల వ్యయంతో మోడల్ గిరి మాల్ కొరకు అదనపు స్టోర్ రూమ్ నిర్మాణానికి ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఈరోజు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ట్రైబల్ మ్యూజియం తరహాలోనే గిరి మాల్ ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆదివాసి గిరిజనులు సేకరించే కల్తీ లేని ఇప్పపువ్వు, కరక్కాయలు, ఇతర తృణధాన్యాలు, షాంపూలు, పచ్చళ్ళు ఇతర తినుబండారాలు వంటివి అమ్మడం ద్వారా గిరిజనులకు జీవనోపాధి పెరుగుతుందని అన్నారు.

**పీటీసీ – భద్రాద్రి కొత్తగూడెం**

-----------------------------

**ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు**

ఆసిఫాబాద్ జిల్లాలోని రైతులు పత్తి కొనుగోలుపై రేపటి వరకు సిసిఐ ఇచ్చిన గడువుపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సిర్పూర్ బిజెపి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ ద్వారా కేంద్రంలోని సిసిఐ అధికారులతో పరిస్థితి గురించి తెలియజేశామన్నారు. నేడు లేదా రేపు గడువు పెంచే అవకాశం ఉందని తెలిపారు.

**ఆసిఫాబాద్ – పీటీసీ**

----------------------------

**PM-MODI:** Prime Minister Narendra Modi has stressed on democratising AI saying it must become a tool for inclusion and empowerment, particularly for the Global South. Inaugurating the India AI Impact Summit 2026 at Bharat Mandapam in New Delhi this morning, Modi said, the world is entering an era where humans and intelligent systems co-create, co-work and co-evolve. He said, AI will make the work smarter, more efficient and more impactful. The Prime Minister called for developing a collective resolve of AI for Global Common Good. He said, in AI, India sees opportunity and the blueprint of tomorrow. Modi said, India not only develops new technology but also adopts it rapidly. He said, India is the centre of the world's largest tech pool. The Prime Minister said, it is a matter of pride for the India and the Global South that the AI summit is being organised in New Delhi. He said, Artificial Intelligence marks a transformative chapter in human history. He said, in the course of human history, there have been certain turning points that shaped entire centuries. Modi said, these turning points set the direction of civilisation and transform the pace of development. He said, AI is making machines intelligent and at the same time, it is multiplying human capabilities many times over. NSD 17 (BYTE)

**SC:** The Supreme Court today said, freebies culture is hampering the country's economic development. A bench of Chief Justice Surya Kant and Justices Joymalya Bagchi and Vipul M Pancholi said, most of the states in the country are revenue deficit and yet they are offering such freebies overlooking development. The Apex court was taking note of the Tamil Nadu Power Distribution Corporation Ltd's plea, which proposed to provide free electricity to all irrespective of financial status of consumers. The top court, issued notice to Centre and others on the plea of the DMK government-led power distribution firm in Tamil Nadu which proposes to provide free electricity. The power firm has challenged a rule of the Electricity Amendment Rules, 2024. The bench asked as to why the Tamil Nadu firm suddenly decided to loosen the purse strings after the electricity tariff was notified. NSD 12

**KISHAN REDDY:** Union Minister of Coal Mines G. Kishan Reddy today highlighted the growing importance of critical minerals in shaping the global economy. He said critical minerals form the backbone of emerging sectors such as solar energy, lithium, and copper-based technologies. The Minister made these remarks at the second edition of Indian Critical Minerals Landscape: Foundation for a Sustainable Future in New Delhi. Addressing the inaugural session, he emphasised that the future of the world increasingly depends on the availability and sustainable development of these vital resources. The Minister informed that 41 private agencies have been given mandates for the exploration of critical minerals, marking a significant step towards strengthening India's resource security. PN 11

**KAVITHA:** In a significant shift for Telangana politics, Kalvakuntla Kavitha, leader of Telangana Jagruthi and formerly of the BRS, has announced the formation of a new political party. Speaking at a press conference at her Jubilee Hills office, Kavitha revealed that the official launch will take place in the first week of May. She confirmed that the party's name will definitely include the word "Telangana" to reflect state identity and aspirations. Regarding her electoral plans, she stated that while she is open to contesting from anywhere, her top preference is Siddipet, followed by Bodhan. Kavitha expressed confidence that her new entity will emerge as the main opposition party, predicting that both the BJP and BRS will cease to be significant forces in the state. PN 10

**PEDDAPALLI:** Peddapalli MP Gaddam Vamsi Krishna urged cotton farmers not to panic regarding procurement issues, assuring them that efforts are underway to streamline the process. Speaking to Akashvani, MP Vamsi announced that he formally requested the CMD of the Cotton Corporation of India (CCI) to ensure procurement continues uninterrupted from the 20th of this month until March 15th. He specifically highlighted delays in registering fax figures in the Kotapally area of the Chennur constituency in Mancherial district to the authorities. Consequently, the MP requested a special extension for procurement in that region. According to Vamsi, the CCI officials promised to review the situation immediately and take a positive decision soon to support the farmers. PTC/PP



**JANGAON:** Jangaon District Collector Rizwan Basha Shaik, alongside DCP Rajmahendra Naik, inaugurated a corporate-level childcare center on the ground floor of the Collectorate, urging female employees to utilize the facility. Addressing the staff, the Collector noted that mothers often face

difficulties working while separated from their children, and announced that they can now bring children under five years old to this new center. He instructed the Women and Child Welfare Department officials to ensure the center remains hygienic, regularly sanitizing toys, and to care for the children diligently. PTC/JGN

**KAMAREDDY:** Jukkal MLA Thota Laxmi Kantha Rao emphasized that the future of the nation rests on students and stressed the collective responsibility to support children's needs while he visited the Zilla Parishad High School in Kaulas village. He highlighted that the government is prioritizing both education and the fundamental needs of children. While teachers and locals appreciated the initiative, the MLA promised to continue such service activities. PTC/KMN 6

**STATUES:** The Telangana government issued an administrative sanction for the erection of Telangana Thalli statues in the premises of 33 Integrated District Office Complexes. The government has authorized an expenditure of Rs. 5.80 crore for this project. This includes Rs. 2.50 crore from the B.E. provision for 2025-26 and additional funds of Rs. 3.30 crore. The Chief Engineer for R&B Buildings in Hyderabad is directed to take necessary action regarding the implementation of these works. DESK 6

**RAMCHANDER RAO:** BJP State Chief N Ramchander Rao today emphasised that Shivaji Maharaj was not just a Maratha warrior, he was the pride of all of Indian as the great man who fought the Mughals to protect the nation's honor. Rao was addressing the gathering after paying rich tributes to Shivaji Maharaj, the emperor of Hindu Hearts, on the occasion of the birth anniversary of Chhatrapati Shivaji Maharaj celebrated grandly at the state office here. He said the admiration for Shivaji Maharaj is not limited to any single religion or caste. His administrative efficiency and public welfare reforms served as an ideal for the entire nation. PN 8



**KTR:** Bharat Rashtra Samithi Working President K Taraka Rama Rao has written an open letter to Chief Minister Revanth Reddy, highlighting that with nearly half of its term completed, 95% of the Congress government's promises remain pending. KTR demanded that the upcoming budget include allocations for these promises, warning that the people of Telangana will no longer be patient. He criticized the government for failing to allocate funds for the six guarantees and other declarations in the

previous two budgets. KTR insisted that substantial funds be earmarked for women, the elderly, students, youth, and farmers, alongside specific allocations for BC, SC, ST, and minority communities as promised. Finally, KTR warned that if the 2026-2027 budget fails to allocate adequate funds for the promises made, the BRS will hold the Congress government accountable on behalf of the people. DESK 12

**RAMZAN:** After the moon for the holy month of Ramadan was sighted across the country, Muslims welcomed the blessed month with great enthusiasm and devotion and became engaged in worship. Since last night, special Taraweeh prayers have been organized in mosques, presenting spiritually uplifting scenes. In Hyderabad, the largest gathering for Taraweeh prayers was witnessed at the historic Mecca Masjid, where thousands of worshippers attended and listened to the recitation of three sections (paras) of the Holy Qur'an. The Minority Welfare Department installed a special shed in the mosque courtyard and made special arrangements for the supply of water for ablution. The historic Mecca Masjid was illuminated with decorative lights. Thousands of worshippers also offered Taraweeh prayers in other mosques across the city. Today (Thursday), the first fast was observed across the country. On the arrival of Ramadan, Prime Minister Narendra Modi extended his greetings to Muslims in a message posted on X, stating that this month conveys a message of peace and brotherhood. Telangana Chief Minister A. Revanth Reddy also extended his wishes and expressed good sentiments on the advent of the holy month of Ramadan. HUSAMUDDIN 16

-
-
-



**KHARGE:** AICC President Mallikarjun Kharge and top leader Rahul Gandhi have concluded a meeting with key Telangana Congress leaders, including Chief Minister Revanth Reddy and Deputy Chief Minister Bhatti Vikramarka. The two-hour session, which also included state in-charge Meenakshi Natarajan and PCC Chief Mahesh Kumar Goud, focused on reviewing the party's massive victory in the Telangana municipal elections. Following the meeting, Kharge took to 'X' to declare the party's commitment to fulfilling public aspirations through social welfare and economic empowerment. He emphasized that the Congress government is actively implementing the guarantees promised to people.PTC/SR9

**TGBIE:** The Telangana State Board of Intermediate Education (TGBIE) released the hall tickets today for the upcoming intermediate examinations scheduled to commence on February 25, 2026. Board officials stated that approximately 9.9 lakh students across the state are expected to appear for these exams. The hall tickets for both first and second-year students have been made available through the online logins of the respective colleges. Students are advised to contact their college principals to collect their hall tickets. Furthermore, officials urged students to immediately bring any discrepancies in their details to the attention of their principal for rectification through the board. To facilitate easier location of examination centers, a special QR code has been printed on this year's hall tickets, which can be scanned to map the center's location. For added convenience, TGBIE is also sending a direct download link via SMS to the mobile numbers registered with the board, allowing students to access their hall tickets directly on their mobile phones. PN 13



**HEADLINES:**

1. Democratizing AI is a must for an inclusive world, says Prime Minister Narendra Modi, inaugurating the AI Impact Summit 2026 in New Delhi.
2. Freebie culture is hampering the country’s development, observes the Supreme Court.
3. Critical minerals are shaping the global economy, says Union Minister Kishan Reddy.
4. Kavitha to launch a new political party in May; the new party will reflect the aspirations of Telangana people, former MLC declares.

**ORDER**

PM AI – SC – KISHAN REDDY – KHARGE – RAMCHANDER RAO -

**BREAK**

STATUES – KAVITHA – RAMZAN – KTR - STATUES - PEDDAPALLI – JANGAON – KAMAREDDY — OTHER ITEMS IF ANY…..